
క్రైస్తవ మాసపత్రిక
కృపావాక్యము
www.preacherstrainingschool.in
ఫిబ్రవరి
2025

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

---

ఈ సంచికలో . . .


1. తీర్పు దినమున తెరువబడు మూడు గ్రంథములు - పి. చంద్రశేఖర్

2. హృదయమును స్థిరపరచుకోవాలి - డి. శ్రీధరరావు

3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 136 - కె. సంధ్యారాణి

4. దేవుడు పవిత్రపరచుకొన్న మానవుడు - కె.జి. కుమార్


---


## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

---

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీ చందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

# కృపావాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 ఫిబ్రవరి 2025 సంచిక 2


## తీర్పు దినమున తెరువబడు మూడు గ్రంథములు


పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240


ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. తీర్పు దినము ఒకటి కలదు అని మనమందరము ఎరుగుదుము. "మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). మరి ఆ గొప్ప తీర్పు దినమున తెరువబడు మూడు గొప్ప గ్రంథములను గూర్చి తెలుసుకొందాము. "మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడైయున్న యొకనిని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖమునుండి పారిపోయెను; వాటికి నిలువచోటు కనబడకపోయెను. మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను; ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటినిబట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పుపొందిరి" (ప్రక. 20:11,12). తీర్పు దినమున విప్పబడు గొప్ప గ్రంథములేవనగా 1) మొదటి గ్రంథము బైబిల్ గ్రంథము లేక దేవుని వాక్యము 2) రెండవ గ్రంథము జీవ గ్రంథము 3) మూడవ గ్రంథము క్రియల గ్రంథము.

I. **మొదటి గ్రంథము బైబిల్‌యొక్క విశిష్టత**:- ప్రపంచములో అనేక మతగ్రంథాలు ఉన్నాయి. కాని ఈ గ్రంథములన్నింటికి బైబిల్ రాజగ్రంథమని తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు, సాహిత్యవేత్తలు కొనియాడిరి. ప్రపంచములో అత్యంత ప్రసిద్ధికెక్కిన ఏకైక గ్రంథము బైబిలు. ప్రపంచములో అత్యధికముగా అమ్మబడుచున్న గ్రంథము బైబిల్ గ్రంథము. దాదాపు 1400 భాషలలోనికి తర్జుమా చేయబడిన గ్రంథము.

ఎ) **దేవుని మాటలవలన కలుగు ఉపయోగములు**

1) మనలను మన పాపముల నుండి కాపాడును-నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యమును ఉంచుకొనియున్నాను (కీ. 119:11).

2) మన త్రోవకు వెలుగై యున్నది-నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది (కీ. 119:105).

3) మనలను పవిత్రపరచును-నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు (యోహా. 15:3).

4) నీవు సత్యమును గ్రహించెదవు అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును (యోహా. 8:32).

5) బైబిలు గ్రంథము ప్రకారము మనము తీర్పు తీర్చబడుదుము "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపనివానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహా. 12:48).

6) దేవుని వాక్యము నిరంతరము నిలిచియుండును "గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును" (యెష. 40:8, మార్కు 13:31).

బి) **మూడు ప్రశ్నలకు బైబిల్ మాత్రమే జవాబునిచ్చును** ఈ లోకంలో ఉన్న మూడు గొప్ప ప్రశ్నలకు బైబిల్‌లో మాత్రమే మనము సరియైన జవాబును కనుగొనగలము అవి ఏవనగా

1) <u>మావన జీవిత ఆరంభము-నేను ఎక్కడి నుండి వచ్చాను?</u> అను ప్రశ్నకు బైబిల్ చెప్పు సమాధానము మనము దేవునియొద్ద నుండి వచ్చాము "దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది 2:7, ప్రసంగి 12:7).

2) <u>మానవ జీవిత ఉద్దేశము-నేను ఇక్కడ ఎందుకు ఉన్నాను?</u> అను ప్రశ్నకు దేవుని వాక్యము చెప్పు సమాధానమేమనగా, దేవునిని మహిమపరచుటకు, కీర్తించుటకు మనము ఈ భూమిమీద నివసించుచున్నాము, ఉనికిని కల్గియున్నాము. "నా మహిమ నిమిత్తము నేను సృజించినవారిని నా నామము పెట్టబడినవారినందరిని తెప్పించుము నేనే వారిని కలుగజేసితిని వారిని పుట్టించినవాడను నేనే" (యెష. 43:7). "మీరు బహుగా ఫలించుటవలన నా తండ్రి మహిమపరచబడును" (యోహా. 15:8).

3) <u>మరణం తరువాత ఏమిటి?</u> నేను ఎక్కడికి వెళ్ళెదను? అను ప్రశ్నకు దేవుడిచ్చు జవాబు ఏమనగా-మరణించిన తరువాత మానవుడు వెళ్ళు కేవలం రెండు ప్రదేశములు మాత్రమే కలవు. ఒకటి పరలోకం-ఇది మంచి స్థలము (యోహా. 14:1-3, ప్రక. 21:3-4, రెండవది నరకం-ఇది చెడ్డ స్థలము (ప్రక. 20:10, 21:8).

II. <u>**రెండవ గ్రంథము జీవగ్రంథము**</u>:- "అప్పుడు యెహోవాయందు భయభక్తులు గలవారు ఒకరితో ఒకరు మాటలాడుకొనుచుండగా యెహోవా చెవియొగ్గి ఆలకించెను. మరియు యెహోవాయందు భయభక్తులు కలిగి ఆయన నామమును స్మరించుచు ఉండువారికి జ్ఞాపకార్థముగా ఒక గ్రంథము ఆయన సముఖమందు వ్రాయబడెను" (మలాకీ 3:16). ఈ జీవగ్రంథము దేవునియొద్ద, దేవుని ఆధీనములో ఉన్నది. ఇందు నీతిమంతుల పేర్లు వ్రాయబడును.

"జీవగ్రంథములో నుండి వారి పేరును తుడుపుపెట్టుము నీతిమంతుల పట్టీలో వారి పేరులు వ్రాయుము" అని దావీదు దేవుని ప్రార్థించెను (కీ. 69:28, కీ. 139:16). మోషే ఇశ్రాయేలీయుల నిమిత్తము ఇట్లు ప్రార్థించెను "అయ్యో నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో

నుండి నా పేరు తుడిచివేయుమని బ్రతిమాలుకొనుచున్నాను" (నిర్గ. 32:32-33). జీవగ్రంథమందు పేర్లు వ్రాసే అధికారము, పేర్లు తీసే అధికారము దేవునికే కలదు.

డెబ్బదిమంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి-ప్రభువా, దయ్యములు కూడ నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా ..... అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడి యున్నవని సంతోషించుడని ప్రభువు వారితో చెప్పెను (లూకా 10:17,20). అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీ సంఘసభ్యులైన యువొదియను, సుంటుకేను అను సహోదరిల పేరులు జీవగ్రంథమందు వ్రాయబడియున్నవని చెప్పెను (ఫిలి. 4:2-3). ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను (ప్రక. 20:15, 21:27).

ప్రియమిత్రులారా మీ పేరు ఈ జీవగ్రంథములో వ్రాయబడకపోతే నీవు అగ్ని గుండములో వేయబడుదువు. నీ ఆత్మ నిత్యజీవమును కోల్పోవును (ప్రక. 21:8).

III. **మూడవ గ్రంథము క్రియల గ్రంథము**:- క్రియల గ్రంథము అనగా మనము అనుదినము చేసే పనులను దేవుడు రికార్డ్ చేయును లేక వ్రాసిపెట్టును, భద్రపరచును "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున, అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును (2 కొరి. 5:10).

ప్రియపాఠకులారా బైబిల్ గ్రంథము నీ చేతిలో ఉన్నది (2) జీవగ్రంథము దేవుని చేతిలో ఉన్నది (3) క్రియల గ్రంథము నీ అదుపులో ఉన్నది. నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడవలెనని కోరినచో ఆలస్యము చేయక దేవుడు నీకిచ్చిన బైబిల్ గ్రంథమును పఠించి, దేవుని కుమారుడైన క్రీస్తునందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొంది నిత్యజీవములో ప్రవేశించి నిత్యము జీవించుము. నీ పేరు అప్పుడు జీవగ్రంథములో వ్రాయబడును. నీ క్రియలను నాటినుండి చక్కగా చూచుకొనుము. దేవుడు మిమ్మును దీవించును గాక!

# "హృదయమును స్థిరపరచుకోవాలి"

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**<u>మూలవచనము:</u>** హెబ్రీ 13:9

కృపావాక్యము పాఠకులందరికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు.

ప్రియమైనవారలార నేడు మనము ధ్యానించవలసిన అంశము "హృదయమును స్థిరపర్చుకొనుట" నేటి కాలములో కొంతమంది మనుష్యులలో స్థిరముగా లేనిది హృదయము అందువలన కొంతమంది విశ్వాసములో, క్రీస్తులో, ఆయన స్థాపించిన సంఘములో స్థిరముగా ఉండలేకపోవుచున్నారు. వివిధ రకములైన అన్యబోధలవైపు త్రిప్పబడుచున్నారు అందువలన స్థిరత్వము లేనివారుగా ఉంటున్నారు ఏలాగున "హృదయమును స్థిరపర్చుకోగలము"

1) **<u>స్థిరమైన విశ్వాసము కలిగి ఉండాలి</u>:** "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6) కనుక అన్నింటికంటే ముఖ్యముగా అవసరమైనది స్థిరమైన విశ్వాసము. అపనమ్మకముతో కూడిన విశ్వాసము మంచి విశ్వాసము అని అనిపించుకోదు (యోహా. 14:1). క్రీస్తునందు విశ్వాసముంచాలి.

2) **<u>స్థిరమైన సంఘములో ఉండాలి</u>:** ప్రభువైన యేసుక్రీస్తు స్థాపించిన సంఘము "క్రీస్తు సంఘము" (మత్త. 16:18) క్రీస్తుప్రభువే దీనికి శిరస్సు (కొల. 1:18) సంఘమే ఆయన శరీరము కనుక మంచి విశ్వాసి అయినవారు స్థిరమైన, వాక్యానుసారమైన సంఘములో ఉంటారు వారి హృదయము స్థిరముగా ఉన్నది.

3) **<u>స్థిరమైన బోధలో ఉండాలి</u>:** ప్రపంచములో అనేక రకములు అయిన బోధలు కలవు. క్రైస్తవుడు వాటిని అన్నింటిని నమ్మకూడదు చెంచమనస్కులు కాకూడదు. మనకు ప్రామాణికముగా ఇయ్యబడిన బోధ ఒక్కటే అది అపొస్తలుల బోధ క్రీస్తు ద్వారా (అపొ.కా. 2:42, 3 యోహా. 1:9) ఆజ్ఞాపించబడిన బోధ భిన్నమైన బోధను మనము అంగీకరించకూడదు (గల 1:6). క్రీస్తు సువార్తను చెరుపగోరేది దానిని అంగీకరించరాదు.

4) **<u>నానావిధములైన అన్యబోధలవైపు త్రిప్పబడకూడదు</u>**: (హెబ్రీ 13:9) హృదయము స్థిరముగా ఉండాలంటే వివిధ బోధలను మనము అనుసరించకూడదు. భోజన పదార్థములనుబట్టి కాక కృపను బట్టియే హృదయమును స్థిరపర్చుకోవాలి (రోమా 15:14). సమస్త జ్ఞాన సంపూర్ణులునుగా ఉండమని వాక్యము మనలను హెచ్చరిస్తుంది. భోజనమునుబట్టి దేవుని యెదుట మెప్పు పొందము (1 కొరి. 8:8).

5) **<u>మంచి పునాదిమీద కట్టబడాలి</u>**: మన విశ్వాస జీవితము స్థిరముగా ఉండునట్లు క్రీస్తుప్రభువు మనకు మంచి పునాది వేసియున్నారు. గతకాలము, ప్రస్తుతము, రాబోవు తరములవారందరు మంచి పునాదిమీద కట్టబడినవారై యుండాలి (1 తిమో. 6:18). వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము రాబోయే కాలానికి మంచి పునాది వేసుకొన్నవారు ఇలాంటివారు స్థిరమైన హృదయమును కలిగియున్నారు. వీరు విశ్వాసము కాపాడుకొనినవారు (2 తిమో. 4:7) స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది (2 తిమో. 2:19, కొల. 1:23) స్థిరముగా ఉండుడి. మరియొక పునాది ఎవడును వేయనేరడు (1 కొరి. 3:11).

6) **<u>మంచి మనస్సాక్షి గలవారై యుండాలి</u>**: హృదయము స్థిరపర్చుకొనుట కొరకు మంచి మనస్సాక్షి చాలా అవసరము. అపొ॥ పౌలుగారు (అపొ. 23:1) నేను మంచి మనస్సాక్షి గలవాడనై దేవుని యెదుట నడుచుకొంటిని అని చెప్పుచున్నాడు. 1 తిమో. 1:5లో ఉపదేశసారమేదనగా పవిత్ర హృదయము నుండియు, మంచి మనస్సాక్షి నుండియు, నిష్కపటమైన విశ్వాసము నుండియు కలుగు ప్రేమయే అదే విధముగా తిమోతి కూడా హెచ్చరించబడినట్లుగా మనము చూడవచ్చును (1 తిమో. 1:18).

7) **<u>దేవునికి అనుకూలమైన ఆరాధన చేయువారై యుండాలి</u>**: వ్యర్థమైన ఆరాధన గాని, స్వేచ్ఛ ఆరాధన గాని తెలియబడని ఆరాధన గాని చేయకుండా వాక్యానుసారమైన ఆరాధన జరిపినప్పుడు హృదయము స్థిరముగా ఉండును. దేవునిని ఆరాధించేవారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలి (యోహా. 4:24). మనుష్యులు కల్పించిన పద్ధతులతో దేవుని ఆరాధించవద్దు (మత్త.

15:9). దేవునికి అనుకూలమైన, వాక్యానుసారమైన ఆరాధన చేసేవారి హృదయము స్థిరముగా ఉన్నది.

8) **<u>సరియైన నిరీక్షణ కలిగియుండాలి</u>:** ప్రభువైన యేసుక్రీస్తు రెండవ రాకడలో తప్పకుండా వచ్చును (1 కొరి. 15:24). మరణమువరకు మనము కలిగియున్న నిరీక్షణ విడిచిపెట్టకూడదు (1 థెస్స. 4:13). మనకు అనుగ్రహించబడిన వాగ్దానములనుబట్టి మనము ప్రభువునందు నిరీక్షణ కలిగివుండాలి. సంపూర్ణమైన నిరీక్షణ కలిగియుండుడి (1 పేతు. 1:3).

యేసుక్రీస్తు మృతులలో నుండి తిరిగి లేచుటవలన నిరీక్షణ మనకు కలిగినది (1 పేతు. 1:4).

మానవుని దేహము దేవుడు నివసించు దేవాలయము (1 కొరి. 3:16, 6:19) కావున ప్రతివారు ఈ దేహముతో దేవుని మహిమపర్చాలి. అందువలన హృదయమును స్థిరముగా ఉంచుకోవాలి.

ప్రియ సహోదరుడా, సహోదరి నీవు హృదయమును స్థిరపర్చుకొన్నావా లేదా గమనించుకొనుము, హృదయము స్థిరపర్చుకోవాలి అంటే ముందుగా క్రీస్తు రక్తములో బాప్తిస్మము ద్వారా పాపములు కడుగుకొనినప్పుడు తప్పకుండా హృదయము నూతనపర్చబడును తద్వారా నీవు నీ హృదయమును స్థిరపర్చుకొనగలవు. అలాగున చేయుటకు వేగిరపడుము.

అందరికి వందనములు


**ఉచిత బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు**

**మరియు పరిశుద్ధాత్మని కోర్సు**

తెలుగు మరియు ఇంగ్లీషులో చేయదలచినవారు

పోస్ట్‌కార్డ్‌ద్వారాగాని, S.M.S.ద్వారాగాని

మీ చిరునామా పంపించిన యెడల కోర్సు పంపించబడును.

<u>మా చిరునామా</u> పి.టి. స్కూలు, తూరంగి, కాకినాడ-533016, తూ.గో.జిల్లా

సెల్ : 9849031095

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేస్తున్నాను.

మరియు ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్తి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారముచేసి బహుకాలము గడిచినదై, యెనుబది నాలుగు సంవత్సరములు విధవరాలైయుండి, దేవాలయము విడువక ఉపవాసప్రార్థనలతో రేయింబగళ్లు సేవచేయుచుండెను. ఆమెకూడ ఆ గడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్నవారందరితో ఆయనను గూర్చి మాటలాడుచుండెను (లూకా 2:36-38).

అన్న క్రొత్తనిబంధనలో ఒక ప్రవక్తినిగా చెప్పబడుతుంది. ఈమె సుమెయోనులాగానే మెస్సీయా రాక కొరకు ఎదురుచూస్తు నమ్మకంగా ఉన్న ఇశ్రాయేలీయుల శేషంలో ఒక స్త్రీగా చెప్పవచ్చును.

అన్న అను మాటకు **కృప** అని అర్థమొచ్చును. కృప అనగా మనందరికి తెలిసిన విషయమే ఉచితముగా ఈయబడుట అని దీని అర్థం. ఈమె ఆషేరు గోత్రికురాలు. ఆషేరు అనగా **సంతోషంగా ఉన్న** లేక **దీవింపబడిన** అనే అర్థం వచ్చును. క్రీ.పూ. 721లో అష్షూరీయులు చెరగొని తీసికొనిపోయిన పదిగోత్రాల్లో ఇది ఒక గోత్రం.

ప్రియులారా యౌవ్వనస్త్రీలమైన మనకు మరియు వివాహము కాని యౌవ్వన అమ్మాయిలకు ఈ అన్న మాదిరిగా వున్నది. ఎందుకనగా ఈవిడ జీవితమును గమనించినట్లయితే ఆమె కన్యాత్వము మొదలు కేవలం ఏడుసంవత్సరాలు మాత్రమే తన భర్తతో సంసారము చేసినట్లుగా మనం క్రొత్తనిబంధనలో చూడగలం. అనగా ఈవిడకు అతి చిన్నవయస్సులోనే వివాహం జరిగినట్లుగా మనం గమనించవచ్చు ఎందుకనగా పూర్వకాలంలో 13 లేక 14 సంవత్సరాలకే అమ్మాయిలకు వివాహం చేసేవారు. అయితే ఈమె భర్త చనిపోయేటప్పటికి ఈమె వయస్సు కేవలం 20 లేక 22 సంవత్సరాలు మాత్రమే ఉండవచ్చును.

ప్రియసోదరీ అంత చిన్నవయస్సులో భర్త చనిపోతే తప్పుత్రోవ పట్టే స్త్రీలే ఎక్కువగా

కనిపిస్తారు ఆ రోజుల్లోనైనా, ఈ రోజుల్లోనైనా కానీ ఈ అన్న చెడుమార్గమును ఎంచుకొనలేదు. మరియలాగా ఉత్తమమైన మార్గమేదో ఆమె గ్రహించింది. అంత మాత్రమే కాక ఆమె 84 సంవత్సరాలు విధవరాలైయుండి, దేవాలయము విడువక ఉపవాసప్రార్థనలతో రేయింబగళ్లు సేవచేయుచుండెను.

ఈవిడ నిజంగా ఎంతో గొప్ప స్త్రీ కదా అనగా 84 సంవత్సరాలు విధవరాలుగా అంతకు ముందు సంవత్సరాలు కలిపితే ఈమె 100 సంవత్సరాలు పైబడే బ్రతికింది.

అనగా సంపూర్ణ ఆయుష్షును కలిగిన స్త్రీ అని మనం చెప్పవచ్చు. ఎందుకనగా ఈవిడ జీవితమంతా దేవుని కొరకు , దేవుని సేవ కొరకు ఉపవాసప్రార్థనలతో రేయింబగళ్లు గడిపిన స్త్రీ.

కనుక ప్రియసోదరీ ఈమెను గూర్చి మనం కేవలం పదినిముషాలు చదివి వదిలేయుట కాదు కానీ ఈమెలాగున నేను నా దేవుని కొరకు బ్రతకాలి అని ప్రతి స్త్రీ అనుకోవాలి.

ముఖ్యముగా యౌవ్వనస్థులను సెల్‌ఫోను రూపంలో సాతానుడు దొంగిలిస్తున్నాడు, దేవుని నుండి దూరపరుస్తున్నాడు. కారణమేమనగా దానికి మనం బానిసలైపోతువున్నారు. చిన్నవారు మొదలుకొని పెద్దవారివరకు అరచేతిలోని సెల్‌ఫోన్‌తోనే ఎక్కువ సమయాన్ని గడుపుతూ వుంటారు కానీ రోజంతటిలో నీకు ఆయురారోగ్యములను ఇస్తున్న దేవుని కొరకు ఒక గంట సమయం కూడా వెచ్చించరు. కానీ దేవుడు మనకు ఊరికనే పరలోకము ఇచ్చేయాలి.

సెల్‌ఫోన్ చూచుట తప్పు అని నేను అనను కానీ మంచివాటిని మన ప్రయోజనమైన వాటిని చూసి మనకు అవసరం లేనివి చెడ్డవాటిని చూసి మన కన్నులు వాటినుండి తప్పించుకొనగలగాలి, అప్పుడే నీలో నాలో దేవుని భయము వున్నట్లుగా మనం గుర్తించగలము.

కనుక ప్రియులారా అన్న మనందరికి ఆదర్శవంతమైన తల్లి అని చెప్పుకోవాలి. ఆవిడ జీవితాన్ని మనకు మాదిరిగా వుంచి ఆమె పరుగు తుదముట్టించింది. ఆమెలాంటి జీవితాన్ని , ఆమెఎలాగునైతే పరిశుద్ధంగా జీవించిందో అలాగు మనము కూడా పవిత్రముగా , పరిశుద్ధముగా మన శరీరములను కాపాడుకున్నప్పుడు, దేవుని

యందు నమ్మికయుంచి దేవుని కొరకు బ్రతికినప్పుడు దేవుడు ఆమెకు ఇచ్చినట్లుగానే మనకును దీర్ఘాయుష్షును ఇస్తాడు. అదేవిధము ఆయనకొరకు నీతిగా బ్రతికిన నీతిమంతులకు పరలోకమనే స్వాస్థ్యము కూడా ఆయన ఇచ్చును అని గుర్తెరిగి ముందుకు సాగుదాం.

ప్రసంగ వ్యాసము | కె.జి. కుమార్

## దేవుడు పవిత్రపరచుకొన్న మానవుడు

**మూలవాక్యము:**

ఆయన జనసమూహమును విడిచి యింటిలోనికి వచ్చినప్పుడు, ఆయన శిష్యులు ఈ ఉపమానమునుగూర్చి ఆయన నడుగగా ఆయన వారితో ఇట్లనెను- మీరును ఇంత అవివేకులైయున్నారా? వెలుపలినుండి మనుష్యుని లోపలికి పోవునదేదియు వానినపవిత్రునిగా చేయజాలదని మీరు గ్రహింపకున్నారా? అది వాని హృదయములో ప్రవేశింపక కడుపులోనే ప్రవేశించి బహిర్భూమిలో విడువబడును; ఇట్లు అది భోజనపదార్థములన్నిటిని పవిత్రపరచును. మనుష్యుని లోపలినుండి బయలువెళ్లునది మనుష్యుని అపవిత్రపరచును. లోపలినుండి, అనగా మనుష్యుల హృదయములోనుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి మనుష్యుని అపవిత్రపరచునని ఆయన చెప్పెను (మార్కు 7:17-23).

**చర్చనీయాంశము:**

I. దేవుడు మానవున్ని 3 విధములుగా పవిత్రపర్చుకొనుచున్నాడు.

1) దేహమును శుద్ధజలముతో. హెబ్రీ 10:22

2) మనస్సాక్షిని క్రీస్తు రక్తముతో ప్రోక్షించి. హెబ్రీ 10:22, 9:14, 1 పేతు. 1:23

3) మానవ ఆత్మను పరిశుద్ధాత్మునిచే. అపొ.కా. 1:18

ఎ) సత్యమునకు విధేయులము అగుట. 1 పేతు. 1:23

బి) సత్యవాక్యమువలన

సి) సత్యమును అనుసరించి నడచుటవలన

డి) సత్యమును ప్రేమించుటవలన

ఇ) సత్యమునకు విధేయులగుట వలనను

4) శరీరము రెండు క్రియలు చేయును

ఎ) లోనికి ఆహారము తీసుకొనును

బి) లోపట నుండి బయటకు వచ్చునది మాటలు, హృదయపు ఆలోచనలు

సి) పై రెండు క్రియలు శరీర స్వభావము

డి) ఆత్మక్రియలు ఏమనగా. గల. 5:22

II. దేవుడు మానవుని పవిత్రపర్చుకొనుటలో ఆయన సంకల్పము

1) మాటచేతగాని క్రియచేతను ఆయనను మహిమపర్చుటకు. కొల. 3:17, 1 కొరి. 10:31

2) దేవుడు మహాపరిశుద్ధుడు. 1 పేతు. 1:14

ఎ) పరిశుద్ధత లేకుండా దేవుని చూడనేరరు. హెబ్రీ 12:14

బి) హృదయ శుద్ధిగలవారు దేవుని చూచెదరు. మత్త. 5:8

3) మనము ఆయనను ఆరాధించుటకు పరిశుద్ధులము కావలెను. 1 థెస్స. 4:7

4) అందువలన మనము యదార్ధముగా తండ్రిని ఆరాధించువారము కావలెను. యోహా. 4:23, హెబ్రీ 10:22

**<u>ముగింపు:</u>**

1) యదార్ధత, సత్యము, ఆత్మ వీటిలో ఏది లోపించిన మీ ఆరాధన సంపూర్ణము కాదు, అందువలన సత్యఆరాధన కానేరదు.

2) మనము పరిశుద్ధులుగా ఆరాధించనిచో నీతిఫలములు ఫలించలేము. గల. 5:22.

3) ఆరాధన హృదయపూర్వకమైనదిగా ఉండవలెను పాపి ప్రార్ధన దేవుడు వినడు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు :** 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

**అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయబడును**

స్వాగతం పలుకుతాము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

ఫోన్: 0884-2342125, సెల్: 9849031095

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.com

# బైబిల్ విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

| **ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ** |
| --- |
| RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977 |

**Phone Pay or Google Pay No. 9441754711**

**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిష్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.